RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే QUICK TODAY
ఆదివారం 8 మార్చి 2026 quicktodaynews.com



ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

# పాలకుర్తి గడ్డ..
# మహిళా శక్తికి అడ్డా!

## (అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రత్యేక కథనం )

**పరిపాలనలో పదును.. ప్రజాసేవలో హుందాతనం ..**
**అధికారంలో ఆమె.. అభివృద్ధే ఆమె బాట!"**
**"ఇంటికి దీపం.. ఊరికి వెలుగు.. పాలకుర్తి ఆడబిడ్డ అడుగు!"**
**అమ్మకు వందనం.. ఆడబిడ్డకు అభినందనం**
**పాలకుర్తి గడ్డపై 'మహిళా' ప్రగతి ప్రభంజనం!**


ఝాన్సీ రెడ్డి

**పాలకుర్తి మార్చి 7(క్విక్ టు డే న్యూస్ ):**
ప్రపంచం మొత్తం మహిళా దినోత్సవాన్ని ఒక వేడుకగా జరుపుకుంటుంటే.. పాలకుర్తి నియోజకవర్గం మాత్రం దానిని ఒక 'విజయ గర్వంగా' చాటి చెబుతోంది. ఇక్కడ స్త్రీ శక్తి కేవలం అక్షరాల్లో లేదు, పరిపాలనలో ఉంది. ఇక్కడ మహిళా సాధికారత కేవలం మాటల్లో లేదు, గడప గడపలో కనిపిస్తున్న మార్పులో ఉంది. నాయకత్వ శిఖరం: పాలకుర్తి ఆడబిడ్డ.. మన ఎమ్మెల్యే! నియోజకవర్గ ప్రగతికి సారథిగా నిలుస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, మహిళా నాయకత్వానికి ఒక కొత్త నిర్వచనం ఇచ్చారు. ఆడబిడ్డ మనసుతో ఆలోచించి, అమ్మలాంటి ఆప్యాయతతో పాలనను ప్రజలకు చేరువ చేస్తున్నారు. వారికి వెన్నుదన్నుగా నిలుస్తూ, ప్రజాక్షేత్రంలో అజేయమైన శక్తిగా ఎదిగిన టీపీసీసీ ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ఒక ఆత్మవిశ్వాసం. వీరిద్దరి కలయిక పాలకుర్తికి ఒక రక్షాకవచం.


సర్పంచ్ విజయ నాగన్న



### పాలనా దక్షత: చట్టం.. సహనం.. సమన్వయం !

ఆఫీసు ఫైళ్లలో ఆగిపోయిన సామాన్యుడి కష్టాన్ని గుర్తించే హృదయం ఇక్కడి మహిళా అధికారులది.
ఎంపీడీఓ వేదవతి : అభివృద్ధి చక్రం ప్రతి కుగ్రామానికి చేరేలా ఆమె చేస్తున్న కృషి అమోఘం.

**ఎమ్ఆర్ఓ సరస్వతి:**
రెవెన్యూ సమస్యల పరిష్కారంలో నిక్కచ్చిగా వ్యవహరిస్తూ, పేదల పక్షాన నిలుస్తున్న ధీశాలి.

**ఆలయ ఈఓ లక్ష్మి ప్రసన్న :**
పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి ఆలయ పవిత్రతను కాపాడుతూ, భక్తి మార్గంలో కూడా మహిళా శక్తిని చాటుతున్నారు.

**అక్షర యోధులు: రేపటి తరానికి ప్రాణం పోస్తున్న గురువులు !**
పాఠశాల గదులే రేపటి భారత భాగ్యవిధాతలని నమ్మి, హెచ్ఎమ్ ఐ శైలజ (గూడూరు), పాయం శోభా రాణి (పాలకుర్తి) విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. వారి చేతిలో పెరుగుతున్న ప్రతి విద్యార్థి, పాలకుర్తి గర్వించదగ్గ పౌరుడిగా మారుతున్నాడు.
క్షేత్రస్థాయి వీరవనితలు: పునాది రాళ్లు.. ప్రగతి బాటలు!


పీజీ ఎచ్ ఎమ్ గూడూరు


మాచర్ల స్వరూప్ గూడూరు సర్పంచ్


ఎమ్ ఆర్ ఓ సరస్వతి

గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులకు వెన్నుముకగా నిలుస్తున్న సర్పంచ్ విజయ నాగన్న , గూడూరు సర్పంచ్ మాచర్ల స్వరూప.. అధికారాన్ని అలంకారంగా కాకుండా, బాధ్యతగా స్వీకరించి గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు వేయిస్తున్నారు.

**గుండె గొంతుకన పలికే నివాళి :**
అసలైన మహిళా దినోత్సవం ఎక్కడ ఉందో తెలుసా? రాత్రింబవళ్లు ప్రజల ఆరోగ్యం కోసం పరితపించే ఆశా కార్యకర్త చెమటలో ఉంది.. పసిపిల్లలకు తల్లిప్రేమతో అక్షరాలు నేర్పే అంగన్వాడీ టీచర్ మమతలో ఉంది.. సంఘటితమై కుటుంబాలను, ఊళ్లను నిలబెడుతున్న స్వయం సహాయక సంఘాల మహిళల సంకల్పంలో ఉంది. పేరు ప్రఖ్యాతులకు దూరంగా, పాలకుర్తి రథాన్ని ముందుకు లాగుతున్న ప్రతి చిన్న స్థాయి మహిళా కార్యకర్తకు ఈ విజయం అంకితం!


ఎమ్ పి డి ఓ వేదవతి

**ఓ పాలకుర్తి మహిళా లోకమా! మీ కష్టానికి, మీ త్యాగానికి, మీ పోరాట పటిమకు శిరస్సు వంచి ప్రణామం చేస్తున్నాం. మీరు పాలకుర్తి గడ్డపై విరిసిన ధైర్య కిరణాలు. మీరు గడప దాటి అడుగు వేస్తేనే కదా.. ఈ నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తోంది!**
**అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!**
**స్త్రీ శక్తి వర్ధిల్లాలి! పాలకుర్తి కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాపించాలి!**



## గొంచిరెడ్డిపల్లి పాఠశాలలో వ్యాస రచన పోటీలు

**అనంతపురం, మార్చి 7, (క్విక్ టుడే న్యూస్):**
బ్రహ్మసముద్రం మండలంలోని గొంచిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ విద్యార్థులకు శనివారం ' స్వీయ ఆధారిత భారతదేశాన్ని నిర్మించడానికి నేను చేసే ఐదు పనులు ' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి స్వర్ణ పతకం అనూష, ద్వితీయ బహుమతి రజత పతకం జనార్ధన్, తృతీయ బహుమతి కాంస్య పతకం అహల్యలు అందుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, డాక్టర్ ఎస్ రామాంజనేయులు పతకాలు మరియు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణస్వామి, జయంతి, కామాక్షి, వరలక్షి , శ్రీలక్షి , చైతన్య, పాల్గొన్నారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులను మండల విద్యాశాఖ అధికారులు ఓబుళపతి, కృష్ణా నాయక్, గ్రామ ప్రజలు అభినందించారు.

## మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**జనగామ, మార్చి7 (క్విక్ టుడే న్యూస్):**
వేమల్ల ఎలంధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మేముసైతం ఫౌండేషన్ అధ్యక్షుడు తుంగ కౌశిక్ మాట్లాడుతూ వేమల్ల ఎలంధర్ రెడ్డి



పుట్టినరోజు సందర్భంగా మేము సైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాజరాజేశ్వరి వృధా ఆశ్రమం లో నివసిస్తున్న అనాధలు కు అన్నదానం మరియు ఫ్రూట్స్ పంపిణీ చేసి పుట్టినరోజు జరుపుకోవడం అభినందనీయమని, పుట్టినరోజు సందర్భంగా సేవ చేయడం మంచి పరిణామం అని, ప్రతీ ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా పదిమందికి సేవ చేయాలని. ఈ కార్యక్రమంకి నీలం శ్రీకాంత్,శ్రీను, ప్రకాష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూరు మార్చి 07(క్విక్ టుడే న్యూస్):**



డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) తొర్రూరు మండల నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు రాష్ట్ర కౌన్సిలర్ బుదారపు శ్రీనివాస్ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మండల అధ్యక్షుడిగా పులిపాటి తిరుమలేశు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర కృష్ణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వాసూరి రవీందర్, కట్కూరి స్వప్న, కార్యదర్శులుగా సాదు శ్రీనివాస్ రెడ్డి, బోనగిరి కుమారస్వామి, కోట వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా చెదల దర్గయ్య, మేకల రవీందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్గా మన్నె రవీందర్, సభ్యుడిగా టి. కుమారస్వామి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిలర్ బుదారపు శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన కమిటీ ఉపాధ్యాయుల అవసరాలకు అనుగుణంగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద మరియు బలహీన వర్గాల పిల్లలు అధికంగా చదువుతున్నారని, వారి సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. పాఠశాలల్లో డీటీఎఫ్ ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను అభినందించారు. ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉపాధ్యాయులకు సంబంధించిన బెనిఫిట్స్ అందజేయాలని, పీఆర్సీ అమలు చేయాలని, విద్యా కమిషనర్ ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా ఇచ్చిన నివేదికను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీటీఎఫ్ నెల్లికుదురు, దంతలపల్లి, పెద్దవంగర మండలాల బాధ్యులు బి. బుచ్చిరాములు, బి. రామచంద్రు, డి. దేవదాసు తదితరులు పాల్గొన్నారు.



